## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

**- మెదక్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రకాశ్**

మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ ప్రకాశ్

నర్సాపూర్, ఏప్రిల్ 11: ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.ప్రకాశ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ దామోదర్ అధ్యక్షతన స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన యువత వివిధ కారణాలతో చదువు మానేయడమే కాకుండా తమకు ఉపాధి అవకాశాలు లేవనే నిరాశతో క్రుంగిపోతున్నారన్నారు. అలాంటి వారికి ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా చిన్నతరహా పరిశ్రమలను ప్రభుత్వ సహాయంతో స్వయంగా స్థాపించుకుని ఉపాధి పొందడానికి చక్కని మార్గం కలగజేస్తుందన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 35 శాతం సబ్సిడీతో, యువతులకు 45 శాతం సబ్సిడీతో వారు ఎంచుకున్న రంగానికి సంబంధించిన సామగ్రిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సమీరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.బి.సురేశ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రం ప్రారంభిస్తున్న కలెక్టర్

మెదక్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ చలివేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ట్రేసా ఆధ్వర్యంలో జిల్లాలో 21 తహసీల్ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు తాటి నర్సింలు, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ సిద్దు, సెక్రెటరీ నవీన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

అవగాహన కల్పిస్తున్న అధికారి

రేగోడ్, ఏప్రిల్ 11: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఆదాయం పెరిగే అవకాశం అధికమని ఉద్యానవన అధికారి సంతోష్ తెలిపారు. శుక్రవారం ఆయిల్ పామ్ పంటపై ప్యారారం గ్రామంలో అవగాహన కల్పించారు. ఇతర పంటలతో పోలిస్తే దీర్ఘకాలికంగా ఆదాయం రావాలంటే ఆయిల్ పామ్ పంట సాగు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పంటకు కావాల్సిన మొక్కలపై, డ్రిప్‌కు అధిక రాయితీని ఇస్తున్నట్లు తెలిపారు. సదస్సులో లివ్‌పామ్ కంపెనీ ప్రతినిధి జాన్సన్, ఏఈవో సుభాష్, రైతులు ఉన్నారు.

## విద్యార్థికి పాము కాటు

దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థి

పాపన్నపేట, ఏప్రిల్ 11: ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న బాలుడు పాము కాటుకు గురైన ఘటన గురువారం జరిగింది. కుర్తివాడ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న బాలుడు ఉదయం పాఠశాలకు వెళ్లాడు. ఇంటర్వెల్ సమయంలో బయట ఆడుకుంటున్న క్రమంలో ఆ బాలుడికి రక్తపింజర కాటేసింది. విద్యార్థి చేతి నుంచి రక్తం కారడంతో కేకలు పెడుతూ ఏడుస్తుండగా గమనించిన ఉపాధ్యాయులు వెంటనే మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. ఈ విషయాన్ని డీఈవో రాధా కిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి కలెక్టర్‌కు సమాచారం చేరవేశారు. దీంతో కలెక్టర్ ప్రభుత్వ దవాఖాన సిబ్బందిని అప్రమత్తం చేశారు. వైద్యులు సకాలంలో బాలుడికి చికిత్స నిర్వహించడంతో కోలుకుంటున్నాడు.

## ఆలయాల అభివృద్ధికి రూ.72 వేల విరాళం

శివ్వంపేట, ఏప్రిల్ 11: మండలంలోని లచ్చిరెడ్డిగూడెంలో నిర్మిస్తున్న బీరప్పగుడికి రూ.51వేలు, హనుమాన్ ఆలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు రూ.21 వేలను విరాళంగా మాజీ జడ్పీటీసీ పబ్బమ హేశ్‌గుప్తా శుక్రవారం అందజేశారు.

## గ్రూప్1లో 17వ ర్యాంకర్‌కు సన్మానం

చేగుంట, ఏప్రిల్ 11: గ్రూప్-1ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో17వ ర్యాంక్ సాధించిన బోయినిపల్లి ప్రణయ్‌ను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి, తహసీల్దార్ శ్రీకాంత్ శుక్రవారం సన్మానించారు. తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, సర్వేయర్ రవీందర్‌రెడ్డి, స్వప్న, రాజాగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

చేగుంట, ఏప్రిల్ 11: రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో చిన్నారెడ్డి సూచించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆసరా పెన్షన్లు, పీఎం విశ్వకర్మ, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పథకం, రాజీవ్ యువ వికాసం పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీవో ప్రశాంత్, ఈవో నరేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా బీవీఆర్ఐటీ వార్షికోత్సవం

పీహెచ్‌డీ పూర్తి చేసిన టీచర్లను సన్మానిస్తున్న యాజమాన్యం

నర్సాపూర్, ఏప్రిల్11: నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో శుక్రవారం 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ టీ-వర్క్స్ సీఈవో జోగేందర్ తనికెళ్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ల్యాబ్స్ సౌకర్యాలు ఉండడంతో మంచి ప్లేస్‌మెంట్స్ వస్తాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వారంలో చేసే పనిని రెండు రోజుల్లో చేసేలా సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు. అనంతరం విష్ణు విద్యా సంస్థల సెక్రటరీ ఆదిత్య విస్సామ్ మాట్లాడుతూ తమ కళాశాలలో అధునాతన, సాంకేతిక ల్యాబ్‌లు, టెక్నికల్ ఫెస్ట్‌లు నిర్వహించడంతో అత్యున్నతమైన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో తమ విద్యార్థులకు మంచి ప్లేస్‌మెంట్స్ వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పీహెచ్‌డీ పూర్తి చేసిన అధ్యాపకులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందరిని అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.లక్ష్మీప్రసాద్, మేనేజర్ బాపిరాజు, ఏఏవో సురేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిబా ఫూలే సేవలు చిరస్మరణీయం

- సమ సమాజాన్ని నిర్మించడానికి యువత నడుం బిగించాలి
- మహిళా విద్యకు ఆద్యుడు ఫూలే
- కలెక్టర్ రాహుల్‌రాజ్
- కలెక్టరేట్‌లో ఘనంగా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు

మెదక్‌లో ఫూలే విగ్రహానికి నివాళులర్పిస్తున కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేశ్

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఆర్డీవో మహిపాల్

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి ఫలితాలే నేటి సమాజం అనుభవిస్తున్నదని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జ్యోతిబా పూలే 199వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధ్యాన్‌చంద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ నగేశ్, బీసీ సంఘం నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. సమగ్ర అభివృద్ధిని అందించేందుకు పూలే చేసిన సేవలను వెలకట్టలేమని కలెక్టర్ అన్నారు. జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని, ఈ రోజు మహిళలు చదువుల్లో దీటుగా రాణిస్తున్నారంటే పూలే కృషి ఫలితమేనని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణాగౌడ్, జుబేర్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కిశోర్, జయరాజ్, పెర్క కిషన్, చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు కిరణ్, ఇస్మాయిల్, రంజిత్, లడ్డునాయక్, రవి, రాధ పాల్గొన్నారు.

**- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, ఏప్రిల్ 11**

చిన్నశంకరంపేట: జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

మెదక్ కలెక్టరేట్‌లో జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అధికారులు

నిజాంపేటలో జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రమ్యశ్రీ, నాయకులు

వెల్దుర్తి తహసీల్ కార్యాలయంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, ఆర్ఐ

నర్సాపూర్‌లో నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు

రామాయంపేటలో పూలేకు దంపతులకు దళిత బహుజన సంఘాల నాయకుల నివాళి

మెదక్ టీఎన్జీవో భవన్‌లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న నరేందర్, తదితరులు

మెదక్ మున్సిపాలిటీ: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఆర్టీయూ నేతలు

## కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలి

- వెంటనే రైస్‌మిల్లులను కేటాయించాలి
- గన్నీ బ్యాగులు, లారీల కొరత లేకుండా చూడాలి
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- వ్యవసాయంలో సంగాయిపేట ఎఫ్‌పీఓ కృషి భేష్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కొల్చారం: రంగంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం, ఏప్రిల్ 11: ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సూచించారు. మండలంలోని రంగంపేట, సంగాయిపేట, వరిగుంతం, వసురాం తండా, అంసానిపల్లి, నాయిని జలాల్‌పూర్, కొంగోడు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. భూగర్భ జలాలు అడుగంటడం, కరెంటు కోతలు, వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని కష్టాలకోర్చి ధాన్యం పండించారన్నారు. రైస్‌మిల్లులను ఇంకా కేటాయించలేదని, వెంటనే కేటాయించాలన్నారు. గతంలో కేంద్రాలు ప్రారంభించిన వెంటనే రైస్‌మిల్లులు కేటాయించకపోవడంతో వానకు తడిసి, ఎండకు ఎండి తరుగు వచ్చి రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. గన్నీ బ్యాగుల సరఫరాలో కొరత లేకుండా చూడాలన్నారు. సకాలంలో ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్ సమస్యలు తలెత్తకుండా రైతులు తమ సొంత వాహనాలు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.2320 మద్దతు ధర, రూ.500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### సంగాయి పేట ఎఫ్‌పీవో కృషి

వ్యవసాయంలో 'సంగాయిపేట వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం' కృషిని ఎమ్మెల్యే అభినందించారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్‌పీవో అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రైతులు యువకుల స్వచ్ఛంద సేవా, సహకారాలతో ఎనిమిది నీజన్లుగా ఎఫ్‌పీవో సజావుగా నడుస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు సంతోషిరావు, సొసైటీ చైర్మన్ అరిగె రమేశ్, మాజీ ఎంపీపీ మంజులా కాశీనాథ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, రాజాగౌడ్ పాల్గొన్నారు.

### వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

చిలిపిచెడ్/కౌడిపల్లి, ఏప్రిల్ 11: అజ్జమర్రికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ పీఏసీఎస్ సభ్యుడు శివలీల సత్యం కూతురు వివాహం కౌడిపల్లిలో శుక్రవారం జరిగింది. ఈ వేడుకకు హాజరై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆశీర్వదించారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, నాయకులు లక్ష్మణ్, ముకుందరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరి, మల్లయ్య తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

### నిరుపేద వధువుకు ఆర్థిక సాయం

రామాయంపేట, ఏప్రిల్ 11: అక్కన్నపేటకు చెందిన బోడ నాగరాజు, రామవ్వ దంపతుల కుమార్తె దివ్యకు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ సాగర్ అందజేశారు.

### వీధిలైట్లను ఏర్పాటు చేయండి

చిన్నశంకరంపేట,ఏప్రిల్11: మండల పరిధిలోని అంబాజిపేటలో వీధి దీపాలు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇండ్ల నుండి రాత్రి సమయంలో బయటకు వస్తే విష పురుగుల బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకుని వీధి దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు.

### ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ మన్నన్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మిర్జాపల్లి గ్రామ శివారులో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి రాతికడీలు పాతారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్ లేని వారు ప్రభుత్వ భూమిలోకి రావద్దని హెచ్చరించారు.

### తండాలో తాగునీటి సౌకర్యం

నిజాంపేట, ఏప్రిల్ 11: నస్కల్ శివారులోని తండావాసులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు మాజీ ఎంపీపీ సిద్దిరాములు కృషి చేశారు. శుక్రవారం బోరుబావిని తవ్వించి పైపులైన్‌తో వాటర్ ట్యాంక్‌లో నీరొచ్చేలా ఏర్పాట్లు చేశారు.

### ఏడుగురి బైండోవర్

తూప్రాన్, ఏప్రిల్ 11: మండలంలోని గుండ్రెడ్డిపల్లి, గౌడెల్లి, కిష్టాపూర్, నాగులపల్లి తదితర ప్రాంతాల్లో అక్రమ ఇసుక ఫిల్టర్లు నిర్వహిస్తున్న మధు, ప్రకాశ్, నవీన్, కిశోర్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీశైలంను తహసీల్దార్ విజయలక్ష్మి ఎదుట శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## హనుమాన్ నామస్మరణతో మార్మోగిన మెదక్

హనుమాన్ ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 11: జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. అంజనీకుమార శ్రీ ఆంజనేయా అంటూ హనుమాన్ నామ స్మరణతో మెదక్ పట్టణం మార్మోగింది. ఈ నెల 12న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శుక్రవారం వందలాది మంది భక్తులతో వీరాంజనేయ జన్మోత్సవ ర్యాలీని కోదండ రామాలయం నుంచి హనుమాన్, శ్రీరాముడి ఉత్సవ విగ్రహాలను ఆటోనగర్‌లోని అభయాంజనేయ ఆలయం, పాత బస్టాండ్, రాందాస్ చౌరస్తా, జేఎన్ రోడ్, శివ్వబెల్లయ్య చౌరస్తా మీదుగా ఊరేగించారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీరాం

పాపన్నపేట, ఏప్రిల్ 11: వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం సూచించారు. శుక్రవారం పాపన్నపేట పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జాతీయ కార్యక్రమాలు ఎయిడ్స్, మైలేరియా, కుష్టు, మలేరియా తదితర రోగాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట జిల్లా పోగ్రాం అధికారి హరిప్రసాద్, పాపన్నపేట ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్వర్, సీహెచ్‌వో చందర్, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో

చిలిపిచెడ్, ఏప్రిల్ 11: జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో ఆనంద్ సూచించారు. శుక్రవారం చిలిపిచెడ్ ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. గ్రామంలో ఉపాధి పనులు చేయాలనే వారుంటే వెంటనే ఆధార్ కార్డు తీసుకొచ్చి జాబ్‌కార్డులు చేయించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో ఏపీవో శ్యామ్‌కుమార్ ఉన్నారు.

## పోషక విలువలున్న ఆహారాన్న తీసుకోవాలి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీసీ సూపర్‌వైజర్ అంజమ్మ సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో రక్తహీనత. చిరుధాన్యాల గురించి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి మాలతి, ఏఎన్ఎం నాగలక్ష్మీ, ఆశవర్కర్ రేణుక, ఆయాలు నవిత బాలమణి పాల్గొన్నారు.

## వీడిన మహిళ హత్య మిస్టరీ

**డబ్బుల కోసం హత్య చేసిన దుండగుడు**

వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ వెంకట్‌రెడ్డి

నర్సాపూర్, ఏప్రిల్ 11: హత్యకు గురైన మహిళ మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ జాన్‌రెడ్డి, ఎస్సైలింగంలతో కలిసి ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం నర్సాపూర్ పీఎస్‌లో వెల్లడించారు. ఎస్పీ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మండలం మూసాపేట్ గ్రామం జయరాం తండాకు చెందిన మెగావత్ భుజాలి(52) గత నెల 25న అదృశ్యమైంది. పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మిస్సింగి కేసు నమోదు చేశారు. ఈ నెల 3న నర్సాపూర్ మున్సిపాలిటీలోని మెదక్ మార్గంలో డంపింగ్ యార్డ్ చెట్ల పొదల్లో కుళ్లిన స్థితిలో మహిళ మృతదేహం లభించింది. కేసు విచారణలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తి మృతురాలిని ఆటోలో తీసుకుని వెళ్తుండడం గమనించారు. పాత నేరస్తుడైన మహబూబ్‌నగర్ జిల్లా అయ్యగారుపల్లి తండాకు చెందిన కేతావత్ గోపాల్ ఫొటోతో సరిపోవడంతో నిందుతుడి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, గాలించారు. వారం రోజుల తర్వాత గోపాల్ చిక్కడంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. 2023లో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళను హత్య చేసిన కేసులో గోపాల్ జైలుకు వెళ్లాడు. వారం రోజుల క్రితం జైలు నుంచి వచ్చిన గోపాల్ కల్లు కంపౌండ్‌లో మెగావత్ భుజాలిని కూలి పని ఉంది, వెయ్యి రూపాయలు ఇస్తానని నమ్మబలికాడు. ఆమెను ఆటోలో నర్సాపూర్ మున్సిపాలిటీ సమీపంలోని డంపుయార్డు పక్కన గల చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి జాకెట్‌తో గొంతుకు చుట్టు హతమార్చాడు. ఆమ వద్ద గల రూ.400 తీసుకెళ్లాడు. గతంలో కూడా గోపాల్‌పై పలు కేసులు ఉన్నాయని ఎస్పీ ఉదయ్‌కుమార్ వెల్లడించారు. నిందుతుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## చెక్‌డ్యాంలో నీట మునిగి వ్యక్తి మృతి

అనిల్ (ఫైల్)

పాపన్నపేట,ఏప్రిల్ 11: నీట మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌లోని పొడ్చాన్‌పల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాకలి అనిల్(27) గురువారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై బయటకెళ్లాడు. ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద, గ్రామంలో వెతికినప్పటికీ జాడ దొరకలేదు. శుక్రవారం గ్రామ శివారులోని చెక్ డ్యాం వద్ద అతడి మృతదేహం లభ్యమైంది. అతడికి తల్లిదండ్రులు పోచయ్య, భారతమ్మ, భార్య, చిన్న పాప ఉంది. ఈ విషయమై కుటుంబ సభ్యులు పాపన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సాపూర్ ఎక్సైజ్ సీఐగా గోపాల్

నర్సాపూర్, ఏప్రిల్ 11: నర్సాపూర్ ఎక్సైజ్ సీఐగా జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ గోపాల్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ ఎక్సైజ్ సీఐగా పని చేసిన పద్మ బదిలీపై నల్గొండ జిల్లాకు గత నెల వెళ్లారు. అనంతరం స్థానిక ఎక్సైజ్ ఎస్సై అజీజ్‌కు బాధ్యతలు అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

రోడు ప్రమాదంలో గాయపడిన అశోక్

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11: ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్రగాయాలైన ఘటన చిన్నశంకరంపేటలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నశంకరంపేట పంచాయతీ పరిధి మైదాకుపల్లికి చెందిన అశోక్, నాగరాజులు చేగుంట వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మండల కార్యాలయాల సముదాయం ఎదుట వారి వాహనానికి వీధి కుక్క బలంగా ఢీకొట్టడంతో అదుపు తప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో అశోక్‌కు తీవ్ర గాయాలు కాగా సకాలంలో పోలీసులు స్పందించి మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు.

**PUBLIC NOTICE**

General Public is hereby informed that, my client Smt. VALAKONDA SHIVANI, W/o. Sri V.Vinay Kumar Reddy entered into an Agreement of sale with 1) Sri DUNDIGALLA SANKIRTH REDDY and 2) Sri THOODUPUNOORI PAVAN KUMAR to purchase part and parcel of clear marketable title Ground Flooried A.C.C. Godown Premises bearing H.No. 5-31/5/5A on the land bearing New Survey Nos. 30/A, 30A/1 and Sy.Nos.30/ /6/2, 30 1/2 and 30 3/2 and Sy.Nos. 30 1/2/2, 30 3/2/2, 30/ 6/2/2, land admeasuring 1573 Sq.yds. with a builtup area of 12000 